# అపశ్ర

యం. జానకీరాణి



త్రను టిక్కట్టు కొనడం, రైలు ఎక్కడం అంతా అబద్ధంగా అనిపించింది మధుమూర్తికి. ఫస్టుక్లాసు కంపార్టుమెంటులో వచ్చి కూర్చున్నాడు. రైలు కుదుపుకి లయగా శరీరం ఊగుతోంది. మధుమూర్తి తలంతా దిమ్ముగా వుంది. ఏదీ తోచడం లేదు. ఒక మహావేశంలో, ఏదో తనని తరుముకొస్తున్నట్టు వచ్చి యీ రైల్లో కూర్చున్నాడు. తను ఎక్కడికి వెడుతున్నాడు, ఎందుకు వెడుతున్నాడు? నిన్న కాదూ తను యామినిని చూసింది? అంతా ఒక కలలా, ఏ నాడో జరిగిపోయినట్లుగా అనిపిస్తోంది ఎందుకు తనకి? నిన్న సాయంత్రం కాదూ ఆమెను 'ఖమాసు' రాగం కీర్తన ప్రారంభించింది?-ఏమిటో తెలియనిబాధ, యిదమిత్థమని తేల్చిచెప్ప లేనిది-తను ఏదో ఆపదలో చిక్కుకున్నట్లు-సముద్ర కెరటాలు తనని వెంటనంటి పరువులెత్తి వస్తుంటే తను తీరానికి పారిపోతున్నట్లు-ఎక్కడుంది తీరం?

యామినిని గురించిన ఆలోచనలు అరికట్టడానికి వీల్లేనివి. రాత్రిళ్ళు కొబ్బరాకుల మీదుగా ప్రాకివచ్చే వెన్నెలలు, సాయంసమయంలో జలతారు తీగెల్లాగా మెరిసే వెన్నెలలు, తెల్లవారుఝామున జాలిగా కనుపించే చంద్రికలు-అన్నీ తలపుకు వస్తాయి-ఏదీ తలపున నిలువదు-యామినిని తలచుకుంటే.

*　　　*　　　*

నాలుగుసంవత్సరాల క్రితం సుందరికి సంగీతం నేర్పడానికి నెల్లూరుదగ్గరకువెళ్ళాడు మధుమూర్తి. సీతారామయ్యగారు జమీందారు. తన కూతురుకి మధుమూర్తివంటి విద్వాంసుడే సంగీతాన్ని చెప్పాలని ఆయన అభిలాష. ఆయన మాటను, ఆశ్రయాన్ని కాదనలేకపోయాడు మధుమూర్తి. ఆడపిల్లకి పాఠం చెప్పడం, అందులోనూ వారింట్లో వుండి చెప్పడం, సమంజసమేనా కాదా అని ఆలోచించాడు మధుమూర్తి. అతనికి ఇదివరలో శిష్యులు లేకపోలేదు. అతనికి అమిత వాత్సల్యం శిష్యులంటే, అందులోనూ తీగెలాంటి కంఠాలు విచ్చి బాలికలు పాడుతుంటే అతని హృదయం వాత్సల్యంతో ఉప్పొంగిపోతుంది. తన కంఠంలో, తన శిష్యుల కంఠాల్లో పలుకని మధురస్వరాలు, తీయందనాలుబాలికలకంఠాల్లోపలుకుతాయి పదహారు సంవత్సరాల సుందరి, తంబూ

రతో శృతికలిపి జం
ఆనంద మనిపించేది
లకు తగిన బాలిక ం
కున్నాడు అతను. ‹
దీర్ఘాలు పాడుతుంటే
తుంటే - అతని హృ
గంభీరత్వం నిండే
రాగం పాడితే అత

సన్నాయి వాయిద
'సారామత్రి' పాడితే
గోపురాలు గోచరిం
ప్రోగేవి అతని చెవ

సుందరి సంగీతం
త్సరాల్లో మధుమ
చుకుంది. తెల్లవారి
'అకారసాధన' చేస
వచ్చేది మధు మూ
అతని పిలుపు వినడం
క్రొవ్వొత్తి వెలుగ
కూర్చునేది. అతను
వాడు. ఆమె 'మలయ
వర్షం పాడుతుంటే
బంగారు కిరణాలు,
చెట్లు - అన్నీ ఆమె
నట్లు అనిపించేది.

మధుమూర్తికి తో
వంటి ఇల్లు యిచ్చా
మంతా ఆ పరిసరా
వెళ్ళివచ్చినతరువాత
గంటసేపు - మళ్లీ రా
ప్రకారం మరి కొం
జరిగేది.

ఒక్కొక్కరాత్రి
మధుమూర్తికి ఏమి
తోచేది కాదు. ఈ
సుందరి - దివ్యసుం
రి-తనకి ఎంత పేరు ప్ర
తిష్ఠలు తీసుకువస్తుం
దో!తను నేర్పినవిద్య
తనగొంతులోని ఝుర

లు ఈమె మూలా
ఖ్యాతి నార్జించుకు
టాయి. తండ్రి ప్ర
యోజకుడైన తన శ
త్రుణ్ణి మానిఉప్పొ

పాడుతున్నా
రికి. వా ఆశ
విశ్వయించు
న తలయెత్తక,
వర్షం పాడు
డుగా, ఏదో
'కళ్యాణి'
తోరణాలు,
చేవి. ఆమె
దేవాలయ
గణ గంటలు

రెండుసంవ
పనువు ఏర్పాట
లేచ్చి, ఆమె
మెలకువ
ందరీ' అన్న
అతనిగదిలో
సీమీద వచ్చి
ంతెత్తి పాడే
రాగంలో
ుభానుడు,
గా తలలూచే
ధురితో నిండి

చిన్న కుటీరం
సౌందర్య
ది. కాలేజీకి
ం కాలం ఒక
మూర్తి ఆజ్ఞ
ంగీత సాధన

గుతాడు. గురువు తన విద్య విఖ్యాతి పొందడం చూసి ఉప్పొంగుతాడు. అదే వాత్సల్యం గురువుకీ, పితరునికి. మధుమూర్తి ఇల్లా అనుకునేవాడు. ఈ చిన్న వయస్సులో వున్న నాలో యీ భావం కలిగిస్తోంది యీమె, ఏ పూర్వజన్మ బాంధవ్యమో అని.

* * *

సుందరి అప్పుడే పాటనాపి తంబూర మీద ముఖమల్ గలేబు తొడిగింది. "పుస్తకాలు తెచ్చుకుంటాను" అని ఆమె వెళ్ళబోతుంటే ఆపాడు మధుమూర్తి.

"చూడు సుందరీ, నాకు ఆ భావగీతం వినిపించావు కాదు" అన్నాడు. ఆమె సిగ్గుపడింది. అతనికి భావగీతాలు ఎక్కువగా నచ్చవని తెలుసు. కానీ తనని మెప్పించడానికి అల్లా అడుగుతాడు. "రాత్రి పాడుతాను" అన్నది. అంటూనే కూర్చుంది తివాసీమీద.

"మీ కాలేజీ విశేషాలు చెప్పవూ నాకు?" అన్నాడు మధుమూర్తి. సుందరితో ఖబుర్లాడి కొన్నిరోజులయింది. "ఏమున్నాయి మాస్టరూ, మా కాలేజీ వార్షికోత్సవం వచ్చేవారం. నేను 'రాగమాలిక'లో ప్రార్థనశ్లోకం పాడనా మాస్టరుగారూ?" అన్నది ఆమె ఆశగా.

"అలాగే. మీ కాలేజీలో అంతా ఏమనుకుంటున్నారు వార్షికోత్సవాన్ని గురించి? నిన్ను పాడమని అడిగారా?"

"అడిగారు. పైగా అన్నారు..." నాలిక్కరచుకుంది.

"ఏమన్నారు?"

సుందరి అయిష్టంగా చూసింది. "ఏమీ లేదు." ఆమె ముఖం ఎర్రబడింది. మళ్ళీ అన్నది "ఏమీ లేదు" అని.

మధుమూర్తి నవ్వాడు. "పోనీలే. వెళ్ళు పుస్తకాలు తీసుకురా" అన్నాడు.

తలవంచుకుని కూర్చుంది సుందరి, కదల్లేదు.

"పాఠంవద్దా సుందరీ?" అన్నాడతను. ఆమె ఉలిక్కిపడి లేచింది. తత్తరపాటుతో వెళ్ళింది.

ఎందుకు ఆమెకళ్ళు చలిస్తున్నాయి?, నేనేమన్నాను? అనుకున్నాడు మధుమూర్తి. ఆమెవచ్చిందిపుస్తకాలతో. తలఎత్తకుండానే కూర్చుని పాఠం చదివింది. 'స్వరకల్పన' గురించి ప్రత్యేక విషయాలు చెబు



# ★ అపశ్రుతి ★

తున్నాడు అతను — కానీ ఎందుకో ఆమె చేతులు వణుకుతున్నాయి?

"ఏమైంది సుందరీ? ఎందుకల్లా వున్నావు?" అన్నాడు పుస్తకం మూసి.

"ఏం లేదు."

"కాదు. చెప్పాలి...చెప్పమ్మా. చెప్పు తల్లీ."

మధుమూర్తి మాటలకి తావులేదు. సుందరి అప్పటికే చేతుల్లో ముఖం దాచుకుని ఏడుస్తోంది. మధుమూర్తికి అర్థం కాలేదు.

"ఏమైంది సుందరీ? కాలేజీలో ఏవరేమన్నారు? నాన్నగారు ఏమైనా






అన్నారా? నేను అడిగినదానిలో పొరబాటుందా? చెప్పు తల్లీ".

ఆమె కళ్లు తుడుచుకోకుండానే "వద్దు. వద్దు." అంటోంది.

"ఏమిటి వద్దు?"

"మీరు అల్లాగ అనొద్దు. నన్ను తల్లీ అనవద్దు..."

మధుమూర్తి ఆశ్చర్యపోయాడు. "ఏం?" అన్నాడు. "మీకు తెలియదు. మీకు అర్థం కాదు. వద్దు. కాలేజీలో అంతా..." అస్పష్టంగా అంటూ, మళ్ళీ ఏడిచింది సుందరి.

మధుమూర్తికి ఏమిటో అయోమయంగా వుంది. ఆమెను తను వాత్సల్యంతో సంబోధించకూడదూ? ఏమిటి కాలేజీలో అనుకునేది? ఈ బాలిక బాధపడడానికి కారణం ఏమిటి? తనమీద భక్తిప్రపత్తులు లేవూ? ఆమె తండ్రి పట్లవున్న గౌరవం, ప్రేమ తన మీద లేవూ, తన దగ్గరకూడా చిలిపిగా, చిన్నారిచేష్టలతో ప్రవర్తించకూడదూ సుందరి?—

సుందరి ఆపుకోలేని ఏడుపుతో బైటికి వెళ్ళింది. ఆ రాత్రి పాఠం లేదు. సీతారామయ్యగారు వచ్చి కుశలప్రశ్నలు వేశారు. మద్రాసులో సుందరి కచ్చేరీ పెట్టించడం సంగతి వచ్చింది మాటల్లో.

"అమ్మాయి సంగతి అంతా మీ యిష్టప్రకారం జరుగుతుంది. మీకు వప్పగించాను." అన్నారు.

మధుమూర్తి నవ్వాడు. "మీరు అంత నమ్మకముంచినందుకు ఋణ్యుణ్ణి. సుందరిమీద మీ కెంత వాత్సల్యమో నాకూ..."

సీతారామయ్యగారు వాదించారు. "ఊరుకోండి. చాలా తేడావుంది." అన్నారు. ఏమిటో ఆ తేడా అనుకున్నాడు మధుమూర్తి. నిజమే, ఆయన కన్నతండ్రి—తనకి మధ్యనవచ్చి, వాత్సల్యాన్ని కురిపిస్తున్న అపరిచిత వ్యక్తి.

ఆ రాత్రి సుందరి ఏడుపు అతని చెవుల్లో గింగురు మంటూనే వుంది. పాపం, పిల్ల ఎందుకు అల్లా బాధపడింది అనుకున్నాడు. గోవత్సాన్ని తలచుకున్న గోవులా బాధపడ్డాడతను. దైవప్రార్థన చేసుకుని, ప్రశాంతంగా నిద్రపోయాడు.

*  *  *

తెల్లారి సుందరి రాలేదు. అయ్యగారు వస్తానన్నారు అని నౌఖరు ఖబురు తెచ్చాడు. సుందరి పడుకునే వుంది అని చెప్పాడు.

ఆ సాయంకాలం — "మాస్టరు గారూ, మీ అమ్మగారు ప్రస్తుతంలో యిక్కడికి రారా?" అన్నారు సీతారామయ్యగారు—అదీ యిదీ మాట్లాడి.

"మా అమ్మగారా? ఎందుకండీ?" అన్నాడు మధుమూర్తి. సీతారామయ్యగారు కొంచెం సేపు మౌనంగా ఆగారు.

"చూడండి మాస్టరుగారూ, సుందరిని గురించి మీ అభిప్రాయం ఏమిటి?"

మధుమూర్తి నవ్వాడు "సుందరికేమండీ? బంగారు తల్లి, చక్కని కంఠస్వరం, విద్యయందు సముచిత గౌరవం, శ్రద్ధవున్నాయి. మీరు అదృష్టవంతులు."

"సుందరికి వివాహం చేయాలని నేను, వాళ్ళమ్మ కుతూహలపడుతున్నాము. పద్దెనిమిదేళ్ళు వెళ్ళాయి కాదూ?"

"సంబంధాలు చూశారా?" అన్నాడు మధుమూర్తి. సీతారామయ్యగారు మాట్లాడలేదు. అర్థస్ఫూర్తితో నవ్వారు.

"మాస్టరుగారూ, మీకు విప్పి చెప్పనక్కర్లేదనుకుంటాను. సుందరి మీకు నచ్చింది. ఆమె మనస్సులోని ఆరాధ్యదైవం మీరు. మీ అమ్మగారి అనుమతి తీసుకుని—"

మధుమూర్తి నిర్ఘాంతపోయాడు. ఏం మాటలివి? గురుశిష్యుల బాంధవ్యం తెలుసా వీళ్ళకు?

అతను లేచి, నిలబడి కిటికీదగ్గరకువెళ్లాడు. "సీతారామయ్యగారు, నేను కొంచెం కష్టం కలిగించవచ్చు మీకు. నా భావాలు వేరు, గురుశిష్యులను గురించిన నా అభిప్రాయాలు వేరు. నేను ఏర్పరచుకున్న బాంధవ్యం వేరు. నన్ను క్షమించండి." తనని సుందరిని బంధించిన ఆ జలతారు తీగెలు మరింత సన్ననై, తెగిపోతున్నట్లనిపిస్తోంది—తను యిక్కడున్నా కొన్ని వేల మైళ్ళ దూరంలో — వీరందరికీ అపరిచితుడుగా వున్నట్లనిపిస్తోంది మధుమూర్తికి.

సీతారామయ్యగారు కొంచెం ఆలోచించారు. "మధుమూర్తీ మీరు అపోహ పడుతున్నారు. మీరుసుందరియెడల ఏదో భావం కలిగివున్నానని అనుకుంటున్నారు. ఇప్పుడు వేరొక దృష్టితో చూడడం ప్రారంభించండి. ఆమె చిన్నపిల్ల కాదు, చూడండీ, మీకూ పెద్ద వయస్సు లేదు..." ఇంక మధుమూర్తి వినలేకపోయాడు.

"సీతారామయ్యగారూ, నన్ను క్షమించండి—ఇదంతా తాత్కాలిక విషయం కాదు—నా ఆశయాలు వేరు. గురుశిష్యుల బాంధవ్యాల్ని గురించి నా భావం వేరు. ఆ పవిత్రభావం నెలకొంటేగానీ విద్య అకళింపు కాదు. నేను నిర్గ్రహుడనై, నిశ్చలితమనస్కుడనై చెబితేగానీ విద్యరాదు. ఆ భక్తిభావం, పవిత్రభావం విద్యకు మూలం—మీరు పెద్దలు. నన్ను మన్నించండి."

చాలాసేపు ఆయన మౌనంగా కూర్చున్నారు. ఆయన వెళ్ళబోతుంటే మధుమూర్తి అన్నాడు. "సుందరి బుద్ధిమంతురాలు. నేను యింక ఎక్కువగా నేర్పవలసినది ఏమీ లేదు.

నాపట్ల యింతకాలం మీరు చూపిన ఆదరణకు కృతజ్ఞుణ్ణి. నేను సెలవుతీసుకుంటాను. అవసరమైనప్పుడు నాకు వ్రాయండి. నేను సిద్ధంగా వుంటాను."

సీతారామయ్యగారు మౌనంగా తలూపి వెళ్లిపోయారు.

మధుమూర్తి గంభీరంగా వున్నాడు. తన సామాను సర్దుకున్నాడు. "నేను రేపుదయం రైల్లో వెడుతున్నాను. నన్ను మన్నించండి. సుందరికి నా ఆశీర్వచనాలు." అని చిన్న చీటీ వ్రాసి రాత్రి తొమ్మిదిగంటలవేళ సీతారామయ్యగారికి పంపాడు. దైవప్రార్థన చేసుకుని ఆ రాత్రి నిద్రించాడు

ఏదో స్పర్శకి—ఉలిక్కిపడి లేచాడు మధుమూర్తి. వెన్నెల పడుతోంది తనమీద. లేచికూర్చున్నాడతను. తన కాళ్ళదగ్గర—సుందరి! లేచి దీపం వేశాడు. గొంతు జీరపోయినట్టుంది అతనికి ఏమిటీబంధనాలు అనుకున్నాడు.

"ఏమిటిసుందరీ? ఏమైనా చెప్పాలని వచ్చావా?" అన్నాడతను. రాత్రి ఒంటిగంట ఔతోంది. కొంచెం అపశ్రుతిగావుంది యీ రాక.

సుందరి మళ్ళీ ఏడుస్తోంది

"ఎందుకేడుస్తావు? ఏమిటి నీ అభిమతం? చెప్పు." అన్నాడు మధుమూర్తి కుర్చీలో కూర్చొని ఆమె యింకా ఏడుస్తోంది సన్నగా.

"చూడమ్మా. నా ఆశీర్వచనాలు నీకు సర్వదా వుంటాయి. ఎందుకేడుస్తావు పిచ్చితల్లి. నీకు యింకా ఎన్ని అనుభవాలు, యీ పిచ్చిమాస్టరుని మర్చిపోయేవి కలుగుతాయి."

ఆమె ముఖంమీదనుండి చేతులు తీసి అతనివేపు చూసింది. ఆమె రెప్పలు బరువుగా వున్నాయి చెక్కిళ్లు మలినమై, ఎర్రబారివున్నాయి. "మీరు వెళ్ళవద్దు." అన్నది మెల్లిగా.

"వెళ్ళక ఏంచేయమంటావు?- నేను వెళ్ళిపోవడం ఎవరిమీదా కోపంతో కాదు. నా ఆశయం వేరు. నీకు అర్థంకాదు. చూడు సుందరీ; నీకు నేర్పిన సంగీతం చాలదూ?"

కళ్ళు తుడుచుకుంది సుందరి. "నాకు సంగీతంవద్దు. మీరు ఉండండి - వెళ్లవద్దు మీరు—"

మధుమూర్తి యింకా యింకా దూరమౌతున్నాడు యీ పరిసరాలకి. "చూడు తల్లీ..."

"వద్దు. ఆ పిలుపువద్దు. మీ వాత్సల్యం వద్దు..." మళ్లీ ఏడుస్తోంది సుందరి.

"ఆగు సుందరీ!-నీవు భ్రమలోవున్నావు మీ నాన్నగారికి నీమీద ఎల్లాంటి వాత్సల్యమో నాకూ అల్లాంటి వాత్సల్యమే వుంది. నీవు తంబూరాని లాలించినట్లుగా నిన్ను లాలించాలనిపిస్తుంది. నీ తల నిమిరి, తల్లీ అని నోరార పిలవాలనిపిస్తుంది. నీకు అర్థంకాదూ ఆ భావం? గురుశిష్యుల మధ్య వేరొక భావం నే నూహించలేను. నీకళ్లలో నాకు జాలి, నామీద భక్తిమాత్రమే గోచరిస్తాయి, గోచరించాయి. మలినం చేయకూడదమ్మా యీ బాంధవ్యాల్ని" మధుమూర్తి లేచి నిల్చున్నాడు.

"చూడు తల్లీ - వెళ్ళి పడుకో. చిన్నతనం! భ్రమలో వుంటున్నావు యింకా. నీకు చాలా సౌకర్యాలున్నాయి జీవితంలో. నేను యీ 30 సంవత్సరాల్లో నా మనస్సులో ఎన్నడూ పొందని ఆర్ద్రతని నీ మూలంగా పొందాను. వెళుతల్లీ."

సుందరి వెళ్లలేదు. నిస్సహాయురాలిలాగా మధుమూర్తి గదిలోనే కూర్చుంది మౌనంగా గంటలు గడిచాయి తెల్లవారుఝామున, పాలిపోయిన ముఖంతో, నిద్రలేనికళ్లతో తూలేస్థితిలో లేచి, అతని పాదాలకు నమస్కరించింది. తన చల్లని వేళ్లతో ఆ పాదాలని స్పృశించి లోపలికి వెళ్ళింది సుందరి

* *

ఒక అధ్యాయాన్ని అల్లా మూసివేసి, అనుభవాలను పొందికగా మడిచి హృదయంలో దాచుకుని బరువుగా బయలుదేరాడు మధుమూర్తి. రైల్లో కూర్చుంటే, ఒక ఆశయ సిద్ధికోసం పయనిస్తున్న బాటసారివలె అగుపించాడు తనకి తను తను చేయలేని పనులని చేయించాలని చూస్తుంది యీ లోకం. తన వయస్సు, విద్య, రూపం, ధనం - ఇవి చూసి తనకి పుత్రికాసమానమైన శిష్యురాలిని తెచ్చి వివాహం చేస్తానంటారే? ఈ బాంధవ్యానికి ఉండవలసిన గౌరవం, పవిత్రత లేవూ? తను చేయలేడు ఆ పని. తన శిష్యులను తను ఆ విధంగా చూడలేడు. ఒక ఆశయం, ఒక సంగీత సరస్వతిని విడిచివచ్చాడు!

* * *

సుందరిని విడిచివచ్చిన ఆరేడు మాసాల వరకు ఎవరికీ పాఠాలు చెప్పలేదు మధుమూర్తి. విశాఖపట్నంలోని స్వగృహంలో నే వున్నాడు-అరుదుగా కచ్చేరీలు చేస్తూ. అతని మనస్సు నిర్మలంగా లేదు యీ కాలమంతా. ఎందుకు తనలో కలిగే భావాలు లోకంలో ప్రతిబింబించవూ? తాననుకున్నవి కాక వేరొక భావాలు ఉన్నట్లైతే ప్రతిభ రాణించదు, విద్యకే నైర్మల్యం వుండదు.

ఒకనాడు అతనిని చూడడానికి ఒకబాలిక వచ్చింది. ఆమె పేరు యామిని. కాలేజీలో ఆమె కంఠం విన్నాడు మధుమూర్తి. ఆమె అన్న భాస్కరరావు మధుమూర్తికి చిరపరిచితుడు ఆమెకి సంగీతం నేర్చుకోవాలని అభిలాష. భాస్కరరావు ఎన్నిమార్లో అడిగాడు మధుమూర్తిని. కానీ అతను ఒప్పుకోలేదు. భాస్కరరావు యితని చరిత్రంతా ఎరిగున్నవాడు. మధుమూర్తిని, అతని ఆశయాలను, గౌరవిస్తాడు. 'నీకు తెలియదు మధూ, యామిని ఎల్లాంటి పిల్లో! నేను మనస్ఫూర్తిగా కోరుతున్నాను. ఆమె కంఠానికి తగిన పాండిత్యం నీదగ్గరే వుంది' అనేవాడు.

"మా అన్నయ్య పంపించాడు. నేను మీ యింటికి వచ్చి పాఠం చెప్పుకుంటాను" అన్నది ఆమె మధుమూర్తి ఆమెవంక చూశాడు.

"నాకు ఆరోగ్యం బాగుండటం లేదమ్మా. నే నామాట భాస్కరరావుతో చెప్పాను" అన్నాడు.

"అలా కాదు మాస్టారూ, నేను మీ

(47-వ పేజీ చూడండి)



"నిష్కారణంగా వీళ్ళతో విరోధం కొని తెచ్చుకుంటున్నావేమో పద్మా!" ఓ రోజు కమలాకరం బాధగా అన్నాడు.

"వీళ్ళతో స్నేహంగా వుంటే మనకు ఒరిగేదేమిటి, లేకుంటే తరిగేదేమిటి? మనం ఈ యింటికి కాపురమొచ్చి ఒక నెలరోజు లవుతాయి గదా! వీళ్ళకు మనం యింతకు మునుపు ఎక్కడుండే వాళ్ళమో తెలియదు. మీరుచేస్తున్న వుద్యోగమేమిటో తెలియదు. అసలు నాపేరేమిటో తెలియదంటేనమ్మండి తెలుసుకోవాలన్న కుతూహలం వున్నప్పటికీ నన్ను ప్రశ్నించడానికి వీళ్ళకు గుండెల్లేవు. నేను పెడసరంగా తప్ప మరోక విధంగా బదులు చెప్పనన్న సంగతి వీళ్ళకు బాగా తెలిసిపోయింది. నాకిప్పుడెంతో హాయిగా వుంది" అంటూ పద్మావతి విజయగర్వంతో నవ్వింది.

## 4

కానీ జీవితం ఎల్లకాలమూ హాయిగానే గడచిపోదు!

ఓ రోజు ఉదయం పదిగంటలకే ఆఫీసుకు వెళ్ళిన కమలాకరం పన్నెండుకల్లా యింటికి తిరిగి వచ్చేశాడు

"ఏమిటండీ! ఏం జరిగింది?" అంటూ పద్మావతి కంగారు పడిపోయింది.

"మరేం భయపడకు పద్మా! శుభవార్త చెప్పిపోదామని రెక్కలు గట్టుకుని యిలా రివ్వున వచ్చేశాను. మనకు ప్రమోషను వచ్చేసింది! ఆఫీసరుగారు స్వయంగా పిలిచి ఆర్డరు చేతికిచ్చారు." అంటూ కాగితాన్ని జేబులోనుంచీ పైకితీసి గాలిలో రెపరెప లాడించాడు కమలాకరం.

"నిజంగా?" కళ్ళు ఆకర్ణాంత విశాలాలై పోతుండగా ఆశ్చర్యంతో ప్రశ్నించింది పద్మావతి.

"నిజం నిజం! నువ్వు తీరిగ్గా ఆశ్చర్య పడుతూ వుండు! నేను అయిదు అయిదు న్నరకల్లా వచ్చేస్తాను" అంటూ కమలాకరం సైకిలుపైన తుర్రున వెళ్ళిపోయాడు.

పద్మావతి నిలువుటద్దం ముందు నిల్చుని తన సౌందర్యానికి తనే మురిసిపోయింది. ఆ తరువాత పెళ్ళయిన క్రొత్తలో జంటగా తీయించుకున్న ఫోటోను గుండెల కదుము కుని ఏదో మధురగీతిక పాడుకుంది. కుర్చీలో కూర్చుంది. ఈజీచేర్‌లో పడుకుంది. ఉండి ఉండీ యిల్లు నలుమూలలా కలయతిరిగింది...

పది పదిహేను నిమిషాలిలా అవస్థపడిన తర్వాత,—పట్టరానంత ఆనందాన్ని, ఏను గెక్కినంత సంబరాన్ని యిలా నాలుగు గోడల మధ్యకుదించి వుంచడం ఆమెకు దుస్తరంగా తోచింది-పద్మావతి ధనుర్యుక్తమైన బాణంలా రివ్వున వీధిలోకి వచ్చేసింది.

ఎదుటింటావిడ సంచి చేతబట్టుకుని మెట్లు దిగి వీధిలో అడుగుపెడుతోంది.

"ఏమండీ పిన్నిగారూ! బజారుకు వెళ్తున్నారేమిటి" అంటూ ఆప్యాయంగా పలకరించింది పద్మావతి.

"ఏం బజార్లోతే తల్లీ? మా బ్రతుకే బజారులా వుంది" అంటూ ఎదురింటావిడ ముఖం త్రిప్పుకుని విసవిస నడచిపోయింది.

చింత నీళ్ళు చిలకరించినట్టుగా పద్మావతి ముఖం ముకుళించుకపోయింది. కొండంత ఉత్సాహం నేలమట్టానికి అణగారిపోగా ఆమె గిరుక్కునవెనుదిరిగింది-అయ్యో తను చేసింది చాలా ఘోరమైన పొరబాటు. తన యిష్టాయిష్టాలకు అనుగుణ్యంగా ఒకప్పుడు తనతో ప్రసక్తి కలిగించుకుని, మిగిలినప్పుడు దూరంగా వైదొలిగి వుండడానికి లోకులు తనచేతి కీలుబొమ్మలుగారు. వాళ్ళు మైత్రి నెరపుతారు. కలహిస్తారు. అసూయ పడతారు. గౌరవిస్తారు. పదిమందిలో తనూ ఒక్కతెగా మెలగదలచుకున్నంతవరకూ స్నేహమో, విరోధమో, అసూయో, గౌరవమో ఎప్పుడేది ఎదురైతే అప్పుడు దాన్ని స్వీకరించడానికి సిద్ధంగా వుండక తప్పదు! అలా కాదనీ తను లోకుల్ని తృణీకరిస్తే, వాళ్ళు తన వ్యక్తిత్వాన్ని గుర్తించడానికే నిరాకరిస్తారు!

"అవును, యిప్పుడు నాకు విధింపబడిన శిక్ష యిదే!" అనుకున్నది పద్మావతి.

ప్రమోషను వచ్చిన పదిరోజులకే కమలాకరం రేడియో కొన్నాడు. కంతులమేరకు డబ్బు చెల్లించడానికి ఒప్పందమై మోటర్ సైకిలుకూడా కొనుక్కున్నాడు. ఐతే రేడియోగానీ, మోటర్ సైకిలుగానీ సంతృప్తినీ, సంతోషాన్ని యింటిలోపలికి వెంట బెట్టుక రాలేకపోయాయి—సంతోషమూ, సంతృప్తీ డబ్బిస్తే బజార్లో దొరికే వస్తువులు గావు.

కమలాకరానికి ప్రమోషను వచ్చినమాట నిజమే! కానీ ఆ ప్రమోషనుమూలంగా లభ్యంగావలసిన ఆనందం మాత్రం ఆకాశకుసుమంలా అంతంతదూరంలోనే వుండిపోయింది. దీన్నే మరోకవిధంగా చెప్పాలో వచ్చు—వ్రతం నెరవేరింది, కానీ ఫలం మాత్రం దక్కలేదు!

## 5

అద్దెయింటికోసం మళ్ళీ నాళంవారి వీధిలోనే అన్వేషణ ప్రారంభించిన కమలాకరం "ఇప్పుడున్న యింటికేమండి?" అని ప్రశ్నించిన పరిచితులందరికీ "అబ్బే! అది దయ్యాల కొంపండీ! రాత్రుళ్లో గంగాళాలు దొర్లుతాయి! డాబాపైన రాళ్ళు పడతాయి! పెట్టిన వస్తువు పెట్టినచోట వుండదు" అంటూ దీనంగా ప్రత్యుత్తర మిచ్చాడు! ★

# ★ అపశ్రుతి ★

(31-వ పేజీ తరువాయి)

యింటికివచ్చి పాఠం చెప్పుకుంటాను. సంగీత మంటే నాకు ప్రాణం. నా చేతిలో వీణె పలుకుతుంది గానీ, గొంతెత్తి పాడే శక్తి నాకు లేదు. గాత్రం మీదగకే నేర్చుకోవాలని ఆశపడుతున్నాను. అన్నయ్య మీకు చెప్పేవుంటాడు యీ విషయం." ఆమె ఆవేశంతో మాట్లాడుతుందేమో అనిపించింది. మధుమూర్తి తలెత్తి ఆమెవంక చూశాడు. ఆమె కళ్లు విశాలంగా, అమాయికంగా వున్నాయి. దీనంగా, నా మాట వినవూ అన్నట్లు పలుకరిస్తున్నాయి.

"నిజం మాస్టరుగారూ, మీరు గట్టిగా కాదంటే నేను ఎప్పుడో నేర్చుకున్న ఆ అపశ్రుతుల వీణనే వాయించుకుంటాను" అన్నది. మధుమూర్తి నవ్వాడు—నాకు ఉద్ధరింపా అన్నట్లు. కానీ—పాపం ఏమి అపచారం చేసింది యీ పిల్ల? ఎందుకు వెనుదీస్తోంది మనస్సు.

కానీ—"రేపు సాయంకాలం నుంచి ప్రారంభిస్తాను. నీ వీణె పంపు. చూస్తాను" అన్నాడు.

* * *

యామినికి పాఠం చెప్పడం సులువు అనిపించింది, మధుమూర్తికి. ఆమె కంఠంలోని మార్దవం అతన్ని ఆశ్చర్యపరిచేది. సునాయాసంగా వంపులు తిరిగేది ఆ కంఠం. లోకమంతా ఏదో యాతనల్లో పడివుంటుంటే, నాకు అవేమీ లేవుసుమా అన్నట్లు, చిరునవ్వుతో పాడుతున్నట్లుండేది ఆమె కంఠం. మధుమూర్తి స్వరం అందివ్వడం ఆలస్యం. సన్నని ఆమె వ్రేళ్ళు వీణె మెట్లమీద సాగేవి, మెత్తని ఆమె కంఠం మధురంగా పలికేది.

ఆమె పాడుతుంటే తఱచి తఱచి ఆమె చూపులను పరీక్షించేవాడు మధుమూర్తి. భక్తి గౌరవం, ఏదో ఆకాంక్షవుండేవి ఆమెసజల నయనాల్లో. ఆమె చూపులు చలిస్తున్నా వాటిలో అమాయకత్వం ప్రస్ఫుటిత మయ్యేది. ఆమెకు పాఠం చెబుతుంటే అనుకోకుండా సుందరి జ్ఞాపకం వచ్చేది మధుమూర్తికి. ఆమె అతని ఆలోచనల్లో పవిత్రంగా, దేవతాత్వం మూర్తీభవించినట్లుండేది. సుందరిని గురించిన భావాలు చల్లనివి మనస్సుకి ప్రశాంతత నిచ్చేవి. తన పుత్రికను వివాహంచేసి అత్తవారింటికి పంపి, ఆమె

# ★ అపశ్రుతి ★

శ్రుతులలో బాధపడే తండ్రివలె వుంటే వాడు మధుమూర్తి. అవే భావాలు అతనివి.

యామినికి పాఠం చెప్పడం సునాయాసమే అయినా, ఎందుకో మధుమూర్తి మనస్సు నిర్మలంగా ఉండేది కాదు. ఎంత శ్రద్ధగా నేర్చుకుంటే నేమిటి, నాకు పేరు తీసుకువస్తుందా యీమె అనుకునే వాడు. తన మనస్ఫూర్తిగా ఆమెకు చెబుతున్నాడా? ఒకనాడు ఒక రాగకళ పొరపాటు చెప్పాడు, మరోకనాడు ఒక కీర్తనలో ఒక చరణం మర్చిపోయాడు, ఇంకోకనాడు ఒక కీర్తనతాళం తప్పు చెప్పాడు. ఎందుకు జరుగుతుంది యిల్లాగ.?

యామిని వీణె బాగా నేర్చుకుంది. ఏడాది తిరిగేలోగానే ఆమె చాలా కృతులు నేర్చుకుంది. స్వరకల్పన, రాగాలాపన, ప్రస్తారం చేయసాగింది,

"యామినీ, నువ్వు యింట్లో సాధన చేసుకోలేవు నేను లేకపోతే?" అన్నాడు ఓనాడు. యామిని ఆశ్చర్యపోయింది.

"ఏం మాస్టారూ, మీరు యీ వూరు నుంచి వెళ్ళిపోతున్నారా?" అన్నదామె.

"ఏమీ లేదు. ఊరికే నే అన్నాను." నిజమే తను ఎందుకల్లా అన్నాడో తనకే తెలియదు. యామిని ఆ రోజు 'కాఫీ' రాగం ఆలపించి, కీర్తన పాడింది. పూర్తిగా గంటసేపు ఆకీర్తనే పాడిందామె స్వరంతో భవా. ఆమె కంఠం తేలిపోతుంటే ఏవో చెప్పలేని లాలసలు, మమతలు స్ఫురిస్తున్నాయి. ఆమె వీణె వూపులో మనస్సే ఉర్రూతలూగింది. మరులుకొలిపే ఆ మాధుర్యం—మధుమూర్తి మనస్సు ఊగిసలాడి యథాస్థానానికి రావడానికి నిరాకరిస్తోంది.

"ఇది వద్దు యామినీ భైరవిలో కీర్తన పాడు." అన్నాడు. కానీ ఆమె కీర్తన పాడలేదు. రాగమే అందుకుంది, సుందరిపాడేది యీ రాగం—మనస్సంతో జాలితో, చెప్పలేని ఆర్ద్రతతో నిండేది మధుమూర్తికి. కానీ యిదేమిటి? తలవంచుకుని కూర్చున్న పెండ్లికూతురు, సిగ్గుపడి నవ్వే నవవధువు—ఏవో కళ్లముందు కనుపిస్తున్నాయి మధుమూర్తికి. అతను లేచి నిల్చున్నాడు.

"యామినీ, రేపు పాడుకుందాం. వద్దు" అన్నాడు. యామిని అతనికి నమస్కారం చేసింది. ఆమె కళ్లల్లో భక్తి గోచరించింది మళ్ళీ—కానీ తనకళ్లల్లో ఏ భావముంది?

* * *

ఆ సంధ్యాసమయంలో తోటలో కూర్చున్నాడు మధుమూర్తి. అతనికి ప్రతిరాగం ఒక సంపూర్ణరసం, ప్రతిరాగం ఒక పవిత్ర భావాన్ని కలకలింపచేస్తుంది, ఒక చక్కని దృశ్యాన్ని కనులముందుంచుతుంది. లయ, సాహిత్యం మొదలైనవన్నీ తరువాతి అంశాలు. రాగం, ఆ రాగంలోని ఒక్కొస్థాయి మనస్సుకి దరిదాపుగా వెళ్ళి, భావాలని కలకలింప చేస్తాయి. కానీ ఆ భావాలకి, గాయకునికి సంబంధం లేదు. గాయకుని గాత్రం మాత్రమే అక్కడ ముఖ్యం. ఆ గాత్ర మాధుర్యంమాత్రమే అక్కడముఖ్యం కానీ వీటన్నిటినీ మించి గాయకునిమీద పరదృష్టి కేంద్రీకరించరాదు. కానీ తన మనస్సులో ఏమిటి విచిత్ర పరిణామాలు? తానింక గురువుగా ఉండడానికి తగడా?

మధుమూర్తి ఆలోచించలేదు. తన మనశ్శక్తిని కూడదీసుకోవడమే ప్రథమ కర్తవ్యంగా భావించాడు. తను యామినివంటి మధుర గాయనిని దూరం చేసుకోరాదు. ఎప్పటి కప్పుడు ఓటమి నంగీకరిస్తూ, వేసిన ప్రతి అడుగుని వెనక్కి తీసుకోవడం, క్షణక్షణానికీ యాత్రాపథం మార్చడం తగనిపని అనుకున్నాడు.

* * *

"మీరు ఏమి చెబితే అది నేర్చుకుంటాను. ఏమి పాడమంటే అది పాడతాను" అన్నది ఆ మరునాడు యామిని. "మీరు మూడ్సులో పడితే ఈ ప్రేళ్లు సాగవు" అన్నది నవ్వుతూ.

మధుమూర్తి ఆమె ముఖం చూశాడు. ఆ కళ్ళలో మెరుపులు గోచరిస్తున్నాయి. తను మొదట్లో చూసిన అమాయకమైన నీలినయనాలు కావు, తళతళ మిరుమిట్లు గొలిపే నేత్రాలివి. ఆ నవ్వు-చల్లగా లేదు, వెన్నెల మెరుగుని చూపిస్తోంది.

"యామినీ! నీకీ పేరు ఎవరు పెట్టారు?" యామిని కిలకిలనవ్వింది. "ఏమండీ, ఎన్నడూ లేని ప్రశ్న ఇవ్వాళ వచ్చింది? పున్నమినాడు పుట్టానని మా నాన్నగారు పెట్టారు."

నదీతరంగాల్లో పరుచుకుపోయి, వెండిలా నీటిని మెఱపించే వెన్నెలలు కనుపిస్తున్నాయి కళ్లకి. యామిని తెల్లని ఎలువరుస, సొట్టపడిన చుబుకం కనుపిస్తోంది ఎదురుగా.

తన క్రింది పెదవిని పంటితో కఱచుకున్నాడు మధుమూర్తి. అతని కళ్ళు చెమర్చాయి. ఈ బాలిక స్వభావం తెల్సుకోవాలి. "యామినీ, నన్ను చూస్తే నీ కేమనిపిస్తుంది?"

యామిని అర్థం కానట్లు చూసింది. కాస్సేపు రెప్పలల్లార్చి తలవంచుకుంది. "మంచి వారనిపిస్తుంది" అన్నది.

"నన్ను గురువుగా గౌరవించగలుగుతున్నావా యామినీ?" నిశ్చలంగా అడుగుతున్నాడు మధుమూర్తి.

"పూజించాలనిపిస్తుంది—మీరు అంగీకరిస్తే ఆనందభాష్పాలతో మీ పాదాలు అభిషేకం చెయ్యాలనిపిస్తుంది."

"నన్ను గౌరవంతో ప్రేమతో చూస్తావా నువ్వు?"

యామిని మాటాడలేదు వణికే ఆమె ప్రేళ్లు ఏమీ తోచక చలించాయి—వీణె పలికింది.

"యామినీ! నిన్ను ప్రేమిస్తున్నాను. నీ సంగీతానికి ముగ్ధుడనైనాను, నన్ను కనికరించవూ?" అతని చెవులకి అపశ్రుతులు వినిపిస్తున్నాయి ఈ మాటల్లోంచి. కానీ-ఎలా?

యామినికళ్లు వాలిపోతున్నాయి. బుగ్గలు


పెరీరావారి

GLOW LINIMENT

గ్లో లినిమెంట్

మెడ నొప్పులు మడమ బెణుకు నొప్పులను

చిటికలో మటు మాయము చేసును

ఒక్కసారి మీ అంతట మీరు వాడి చూడండి. ఎంత శీఘ్రంగా దారుణమైన నొప్పులు పోతాయో మీకే తెలుస్తుంది. అవసరానికి అనువుగా దగ్గర ఒక సీసా ఉంచండి.

ఆటగాండ్రకు అమూల్యము

విల్‌ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లిమిటెడ్

ఔషధాల తయారీదారులు

మద్రాసు-7

భారత దేశమంతటా స్టాకిస్టులు కావాలి

WPZ-8 TG

తెంపులైనాయి. వీణమోపిన ఆమెకాలు కొంచెం కదిలింది. మెల్లిగా నవ్వింది ఆమె.

"మంచిది మాష్టరుగారూ, పాఠం చెప్పరా యివ్వాళ్టికి?" అన్నది.

మధుమూర్తి ఆరోజు పాఠం చెప్పలేదు. ఆమెచేత నే ఎన్నో పాడించేవాడు. శృంగార రసప్రధానమైనభూమాసురాగంపాడమన్నాడు. ఆమెపాడింది. ఆమెకంఠమాధుర్యం అనన్యం అన్నాడు. ఆమె గంధర్వగాయని అన్నాడు. ఇంకా ఎన్నో అన్నాడు, అనిపించాడు—అనుభూతులలో మునిగిపోయాడు. బాగా చీకటిపడింది యామిని యింటికి వెళ్లేటప్పటికి.

* * *

ఇరవై నాల్గు గంటలు కాలేదు. యిదంతా జరిగి—తను యిప్పుడు రైల్లో 1000 మైళ్ళ దూరానికి టికెట్టు కొనుక్కుని ప్రయాణం చేస్తున్నాడు. తనభావాల్లో ఏది విశ్వసనీయము? తనకి నిశ్చితాభిప్రాయాలు వున్నాయా? వాటికి భంగం వాటిల్లకుండా ఉండడానికి ఒకనాడు సుందరిని విడిచి వచ్చాడు — ఒక ఆశయంకోసం. పవిత్రభావనాసిద్ధి ఈరోజు కనీసం కానీయిప్పుడు? ఈ మనస్సు విడిచి తను ఎక్కడికిపోగలడు? తనఆశయాలన్నీ సమూలంగా చెంచిపోయాయి యామిని సమక్షంలో. పారిపోతున్నాడు—దూరంగా, అన్ని బాంధవ్యాలను త్రెంపుకుని పారిపోతున్నాడు.

ప్రకృతిసిద్ధమైనభావాలని, మానసికపరిణామాలని కాదంటున్నాడా తను?

మధుమూర్తికి యోచనాశక్తి చాలటం లేదు. ఊపిరాడనీని ఆవేశం, యామినిని గురించిన స్మృతులు ముసురుకుంటున్నాయి. కెరటాలవంటి యీ ప్రేమ...ఆకారంలాగా వున్న యీ ప్రేమనుంచి ఎక్కడికి తప్పించుకుపోతాడు తను? "ఆమె నా శిష్యురాలు కాదు - కాదు... నేనా మెగురువుని కాను." అని పదేపదే అనుకున్నాడు. కానీ — ఎందుకు తను ఒకనాడు ఏర్పాటుచుకున్న నిర్వచనాన్ని మార్చుకోవాలి? ఆ న్వచనం విలచి, తను ఆప్రకారం ప్రవర్తిస్తే ఎంత బాగుంటుంది! తన ఆశయసిద్ధి కలగడం ఎంత గొప్పవిషయం!......?

తెల్లవారింది రైల్లోనే. ఉలిక్కిపడి లేచాడుమధుమూర్తి ఏదో స్టేషను. ఎదురుగా మరోరైలుంది, ఎదురుదిక్కువేపు పోయే రైలు, ఉదయభానుణ్ణి చూస్తే — సుందరి ఆనాడు ఆలపించిన 'మలయమారుతం' రాగం జ్ఞప్తికి రాలేదు, అరుణరాగరంజితములైన యామిని చెక్కిళ్ళు, యామిని ఫాలభాగం జ్ఞప్తికి వచ్చాయి.

ఎదురురైలు కూతవేస్తోంది. తనకి పదిగజాలదూరంలో ఇంటికి తిరిగివెళ్లే సాధనం ఉంది—"యామినీ! యామినీ!" అని రహస్యంగా అనుకున్నాడు. వెళ్ళేరైలుని చూడకుండా కళ్ళు మూసుకున్నాడు. ఆకూత తన చెవుల్లో పడనివ్వలేదు.

రెపరెపలాడే మనస్సు — చెదరిపోయిన తనమనస్సు — ప్రోగుచేసుకుని, చెమర్చే కళ్లతో "నేనుపోను." అనుకున్నాడు. ★

# దగాపడిన తమ్ముడు

(43-వ పేజీ తరువాయి)

కుంచి చూడలేకపోయాను. పతితుల్ని ప్రేమించే మంచితనం నాలో లేకపోయిందోయ్! అంతా నాదనే అహంకారంతో కూలిపోయాను. ఈలోకంలో పెరిగిపోతున్న కష్టాలకి కారణ మేమంటావ్? మనిషి అంతా నాదనేమాయలో చిక్కుకున్నాడు. ఈ మాయని యే ప్రభుత్వం తగ్గించగలుగుతుందో అదే రామరాజ్యాన్ని తేగలుగుతుంది. ఆ మాయ మానవుల్లో దురాశారూపంతో అంకురించివుంది. సుగ్రానికి కళ్లెంలాగ ఆ దురాశకు ప్రభుత్వం కళ్లెం వెయ్యకపోతే దానిపం వచ్చినట్లు గంతి బీభత్సం చెయ్యదా? పరిపాలించేవాడే కళ్ళెంలేని సుగ్రమైనే అంతాసరి! వాడు సారథి కావాలంటే వాడి మెదడులో ఒక్క న్యాయదృష్టేవుంటే చాలదు. తెలివి తేటలుండాలి! ఆ ఒక్కడి న్యాయం తెలివి తోట ప్రజలకు సుఖాన్ని యిస్తుంది. పూర్వకాలంలో రాజుల న్యాయం మంత్రుల తెలివి కలిసే దేశాలు వర్ధిల్లాయ్—ప్రజలు సుఖపడ్డారు! అంచేత మనుషుల్లో అంతా సమానమనే వెఱ్ఱి అహంభావాన్ని రేకెత్తించి నిరాశ కెయ్యించి వాళ్లని పతనం చెయ్యటం నాకు ఘోరాతి ఘోరమైన విషయంగా కనిపిస్తోంది! బాబూ! నీవు చాలా విశ్వాసమైన జాతిలోని వాడివోయ్ అంచేత నీతో ఇంత చెప్పకుంటున్నాను - అర్థం అవుతోందా?"

కుక్క చిన్నమొరగు మొరిగింది. బూచోగు నవ్వుతున్నాడు. ఇంతలో ఏదో యేడుపు వినిపిస్తోంది. మెల్లమెల్లగా అడుగులు వేసుకుంటూ కుక్క కాస్త పెరిగినా క్రింద వదిలితే యెవరు తీసుక వెళ్తారనే భయముతో ఎత్తుకొనే అక్కడకు వెళ్లాడు. గడపలో శవం! ఆ శవంపైపడి యిద్దరు పిల్లలు భార్య యేడుస్తున్నారు. వాళ్ల గోడు విని యిరుగుపొరుగున వున్నవాళ్ల కళ్ళల్లో నీళ్లు కారిపోతున్నయ్.

బూచోడు అలా నిల్చొని చూచాడు. "తమ్ముడా! చనిపోయావా?" అన్నాడు. అక్కడ మూగివున్న వాళ్ళు బూచోడివైపు వినయంగా చూస్తున్నారు. వాడిగడ్డం విరగబోసిన జుత్తు ఆ తెల్లని ముఖవర్చస్సు చూసి నలుగురిలోను అదో గౌరవభావం ఏర్పడింది. బూచోడు మరి కాస్తా దగరకు వెళ్లి:

"ఎందుకు నాయనలారా గగ్గోలు పెట్టారు. ఇదిగో!" అంటూ ఒక సమకోణ త్రిభుజం దానిభుజాలమీద చతురస్రాలురాయిముక్కతో తారురోడుమీద గీసాడు. మళ్ళీ ఆ చతురస్రాలను చూపిస్తూ "ఇదిమనసు. యిది ఆత్మ. ఈ రెండు కలిస్తేగానీ పరమాత్మతో సమానం కాదు—మనసునూ ఆత్మనూ కలపలేక పోయాడు-చచ్చిపోయాడు-అలా కలపనంత వరకూ పుట్టూనే వుంటాడు—చచ్చిపోతుంటాడు"-తరవాత కాస్తసేపు మౌనంగా లేచి ఇటూ అటూ తిరిగాడు. అంతా బూచోడు ఏ మాహాత్మ్యం చూపిస్తాడో అని ఆశతో చూస్తున్నారు. కానీ కొంతసేపటికి మాటాడకుండానే తనదారిలో తానుపోయాడు!

—ఇంకా వుంది.]

# వనితావాణి

(39-వ పేజీ తరువాయి)

పులుసాప్ లేదు ముందు కూర్చున్నవారు మాట్లాడవద్దండి అనేటప్పటికి ఆమె పూరుకుంది. అసలు వీళ్లు మాట్లాడడానికి వస్తారో? సినిమా చూడడానికివస్తారో అర్థంకాదు. ఈ వ్యాసం వ్రాసిన రచయిత్రికి నా అభివందనాలు.

* * *

కుమారి కాజ వెంకటకమలగారు (విజయవాడ) "పేను కొరుకుడు"గాను మందు అడిగినారు. నాకు తెలిసిన వైద్యం వ్రాస్తూన్నాను. కౌకమారి విత్తనాలు అని (కిరాణా)అంగళ్లలో అమ్ముతారు. దానిని 0-1-0 ది తెచ్చుకొని రోట్లో వేసి మెత్తగా నూరి కల్తీలేని కొబ్బరినూనెలో వేసి, ఒక దినము అలాగే వుంచి, ప్రతిదినము తలకు పూసుకొంటే పేనులు చనిపోతాయి. తలంటిపోసుకున్నప్పుడు పుల్లపెరుగు తలకు బాగా వేసి వేసి రుద్దితే ఈర్లు చనిపోతాయి.

—వి. అహల్యాదేవి, బళ్లారి]

* * *

'పేను కొరుకుడు' ఒకసారి నాకుకూడా వచ్చింది. దానికి నే చేసినది చెబుతాను. దానివలన నాకు నా సోదరునకు సుగుణం కన్పడ్డది. ఎఱ్ఱ మందారపూవును పొద్దున పూట (8 గంటలవేళ) 5, 6 పూలను కోసి పేనుకొరుకుడు వున్నచోట వాటిని గట్టిగా రుద్దాలి. తరువాత ఎండినపూలను చూర్ణము చేసి కొబ్బరినూనెను వెచ్చచేసి ఆపొడుమును నూనెలో వేసుకొని చల్లపడ్డ తదుపరి తలకు రాచుకొనవలెను. అట్లు ఒక నెల రోజులు చేసినట్లయిన వెంట్రుకలు మరల వస్తవి. మొదటివారము చర్మం నల్లపడుతుంది. తరువాత వెంట్రుకలొస్తవి. ★

—ఎం. హనుమంతరావు,
జొన్నూరు - కృష్ణా జిల్లా]